## జాతకం

నా పుట్టిన తేది 12 మే 1991. ఏ పని చేసినా కలిసి రావడం లేదు. దురదృష్టం వెన్ను తడుతూనే వుంటుంది. అన్నీ అప్పులు అవుతున్నాయి. వృధా ఖర్చులు అవుతున్నాయి. ప్రశాంతత దూరం అవుతుంది. అన్నీ గొడవలు అవుతున్నాయి. తెలిసిన వారందరు సాయి అని పిలిస్తారు. ఈ శీర్షిక ద్వారా ఎందరెందరో మేలు పొందుతున్నారు. దయచేసి నా పేరులో ఏమన్నా మార్పులు వుంటే సూచించగలరు.

– ఎస్.సాయికిరణ్

మీకు 2012 మే నెల దాక కొన్ని ఇబ్బందులు ఆటంకాలు, ఎదురుదెబ్బలు తప్పవు. అయితే ఆ తర్వాత అన్ని విధాల బాగుంటుంది. పనులు ఆలస్యం, కలిసిరాని తనం ఆ తర్వాత లేదా తూర్పు దిక్కులు మీకు కలిసి వస్తాయి.

★★★

నా పేరు డిల్లేశ్వరరావు, పుట్టిన తేదీ. 04-10-1988, సమయం. రాత్రి1-15, పుట్టిన ఊరు-పలాస, మం దలం-పలాస, శ్రీకాకుళం జిల్లా.

ప్రశ్న: మేడమ్! నాకు రైల్వేలో ఉద్యోగం చేయాలని నా చిన్నప్పటి కోరిక. నా జాతకం ప్రకారం రైల్వేలో ఉద్యోగం వస్తుందా? వస్తే ఏ సంవత్సరం వస్తుంది. ఉద్యోగం రావడానికి నేను ఏ జాతక రత్నం ధరించాలి. తదితర విషయాలు నాకు తెలియజేయగలరు.

మనకు కోరికలుండటం వేరు. దానికి తగిన జాతక బలం వుండటం వేరు. మీకు ఆ అవకాశాలు వందకు సగం వున్నాయి. మీరు జాతకంలో లేనిదే రత్నం ధరిస్తే ఉద్యోగం రాదు. మనకు అవకాశం వున్న రంగంలో ఏవైనా అవరోధాలు వుంటే వానిని అధిగమించే శక్తిని రత్నం అందిస్తుంది. అంతే కాని, లేని యోగాలు, అవకాశాలను రత్నం ఇవ్వదు.

మనిషి మీద జాతక ప్రభావంతో పాటుగా వాస్తు వుంటుంది. జ్యోతిష ప్రభావం ప్రకారం తగిన పరిహారాలు పాటిస్తే పరిస్థితి చక్కబడుతుంది అంతే!

మీరు ఫలానా డైమండ్ పెట్టండి. మీకు రైల్వేలో ఉద్యోగం వస్తుంది. నీలం పెట్టండి గవర్నమెంట్ ఉద్యోగం వస్తుంది అని చెప్పటం జ్యోతిష్కులకు సరికాదు. అసలు మీకు యోగం వుంటే ఏది పాటించినా అది మేం చెప్పినా అందం! అంతేగానీ 'రత్నం' పెడితే లేని యోగాలు, అవకాశాలు రావు.

> నాకు రైల్వేలో ఉద్యోగం చేయాలని నా చిన్నప్పటి కోరిక. నా జాతకం ప్రకారం రైల్వేలో ఉద్యోగం వస్తుందా?

వుండదు. మీరు పాటించాల్సిన పరిహారాలు...

1. ప్రతి శుక్రవారం దేవాలయానికి (నీ ఇష్టమైన దైవం) వెళ్లటం మంచిది.
2. ఏ రత్నం ధరించవచ్చు.
3. ఇంటికి ఆగ్నేయంలో ఏమన్నా అడ్డంకులున్నాయా? ఉంటే తెగటం, పెరగటం, వీది అని సరిచేసుకోవాలి.
4. ప్రతిరోజు లలితాసహస్రనామ పారాయణ విన్నా చదివినా చాలా చాలా మేలు.
5. గులాబీ, తెలుపు వాడటం తగ్గించాలి
6. పేదవారికి, వృద్ధులకి, ముష్టివారికి యథాప్రకారం సహకారం అందించు.
7. డిప్రెషన్, ఖంగారు వదిలేస్తే బాగుంటుంది. బద్ధకం పనికి రాదు.

★★★

నా పేరు స్వర్ణలత, జన్మనామం: జెగ్గమ్మ (శ్రావణం 2 పాదం), రాశి: మకరం, పుట్టిన తేది: 21-07-1978, పుట్టిన సమయం: 8.00 గంటలు ఉదయం

పుట్టిన ఊరు: వరంగల్ ఎం.జీ.ఎం.హాస్పిటల్‌లో...

ప్రశ్న: వివాహం ఎప్పుడు అవుతుంది. ఏదైనా శాంతి కానీ హోమం కానీ చేయాలా?

శ్రావణం 2వ పాదం, మకరరాశి, సింహల్నం అయితే ప్రస్తుతం గురుదశ నుడుస్తుంది. 2012 మే నుంచి వివాహకాలం. మీకు కొన్ని పరిహారాలు అవసరం.

1. దక్షిణం పనికి రాదు.
2. కెంపు, పుష్యరాగం కలిసి కుడిచేతి అనామిక వేలుకి ధరించాలి.
3. శని, గురు జపం అవసరం.
4. ప్రతి మంగళవారం సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్ప దేవాలయం వెళ్లటం మంచిది.

★★★

నాకు బియ్యం వ్యాపారం చేయాలని ఉంది, లాభసాటిగా ఉంటుందా? షాపు తలుపు ఏ దిక్కున ఉంటే బాగుంటుంది. దయచేసి సలహా ఇవ్వగలరు.

– అందె రాజగంగారాం, వెల్లుల్ల గ్రామం

మీకు ప్రస్తుతం ఏలినాటి శని నడుస్తున్నది. అయితే దాని ప్రభావం వలన ఇంకా 2 1/2 సంవత్సరాలు కొన్ని ఇబ్బందులుంటాయి. అంటే ఈ సమయంలో ఏ వ్యాపారం అయిన మీ పెట్టుబడికి ఇబ్బందులే. ముఖ్యంగా 2011 మే నుంచి 2012 మే దాకా అని జాగ్రత్త అవసరం. మీకు ఎవరన్నా పెట్టుబడి పెడితే నిరభ్యంతరంగా బియ్యం వ్యాపారం చెయ్యిచ్చు. మీ డబ్బులు మీరే పెట్టుబడి పెడితే నష్టపోతారు. ప్రస్తుతం! ఇంక వాయివ్యం (పశ్చిమ వాయివ్యం)



**డా॥ ఈడుపుగంటి పద్మజారాణి**
జ్యోతిష్య వాస్తు పండితురాలు,
ఫోన్: 8143383814.
www.padmajaastro.com

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ....................................
పుట్టిన తేదీ : ....................................
పుట్టిన సమయం : ..............................
పుట్టిన ఊరు (మండలం) : ..................
ప్రశ్న : ....................................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం' 'సూర్య' ఆదివారం
SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, (Near) Ayappa Society, Chandanayak Thanda, Madhapur, Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## 29-6-2014 నుండి 5-7-2014 రాశిఫలం



### మేషం (మార్చి 21 ఏప్రిల్ 20)

తర్క వితర్కాలు తప్పకపోయినా మీ అభిప్రాయాలు అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటాయనవచ్చు. సహోదర వర్గంతో రాకపోకలు పెరుగుతాయి. ఆర్థిక స్వావలంబనకు అవకాశాలు లభించుతాయి. అభిమతాలు, పంథాలు వేరయినా సామాజిక రంగంలో ప్రత్యర్థులతో కలిసి నూతన ఆవిష్కరణలకు కృషి చేస్తారు. 9, 10 తేదీల్లో ఆదాయం పెరుగుతుంది.



### వృషభం (ఏప్రిల్ 21 మే 21)

రాబోయే మార్పులను అంచనావేసి ముందస్తు చర్యలు చేపడతారు. బహుళ ప్రయోజనాలు ఉన్నత వ్యవహారాలకు ప్రాధాన్యమిస్తారు. ఉత్సవాలు, పండుగలు ఆత్మీయులతో కలిసి జరుపుకుంటారు. ఆర్థిక లావాదేవీలు ప్రోత్సాహకరంగానే సాగుతాయనవచ్చు.



### మిథునం (మే 22 జూన్ 21)

ప్రయత్నాలు ఫలిస్తున్న దశలో ఆటంకాలు ఏర్పడినా అంతిమ విజయం లభిస్తుంది. వారమంతా ఉత్సాహంగా వృత్తి వాణిజ్యాలలో పాల్గొంటారు. విజ్ఞాన, సాంస్కృతిక విషయాలపట్ల మక్కువ, అభిరుచి చూపుతారు. మీ ప్రభావంతో ఆగిపోయిన పనులు కొన్ని తిరిగి ప్రారంభిస్తారు. కుటుంబ విషయాలలో మీ ప్రాధాన్యత ఇనుమడిస్తుంది.



### కర్కాటకం (జూన్ 22 జూలై 23)

వివిధ కార్యక్రమాలతో వారమంతా బిజీగా ఉంటారు. రోజువారి పనుల్లో మార్పులు చేయాల్సి రావచ్చు. ఉన్నత వర్గాల వారితో సంబంధాలు మెరుగవుతాయి. సంస్కరణలు చేపట్టవలసిన తరుణమిది. మీ అభిమతాలను నెరవేర్చుకోగలుగుతారు.



### సింహం (జూలై 24 ఆగస్టు 23)

ఇతరుల సాయం అందక మానసిక ఒత్తిడికి గురయినా మంగళ, బుధ వారాల్లో స్వయంకృషితో రాణిస్తారు. భక్తి, జ్ఞాన సంబంధ విషయాలపై ఆసక్తి పెరుగుతుంది. స్థిరాస్తి లావాదేవీలను మెలకువతో నిర్వహించాల్సిన సమయమిది. ప్రజ్ఞావంతులతో పరిచయాలు, ప్రచార, సాంస్కృతిక రంగాల్లో ప్రోత్సాహకర సంఘటనలు మీలో ఉత్తేజాన్ని నింపుతాయి.



### కన్య (ఆగస్టు 24 సెప్టెంబర్ 23)

ఆధునిక పద్ధతులను అనుసరించి కొత్త వాతావరణాన్ని, మార్పులను ఆకళింపు చేసుకుంటారు. అనుచరులనుండి సకాలంలో సహకారం అందుతుంది. వృత్తి ఉద్యోగాలలో మెరుగైన స్థితికి చేరుకుంటారు.



### తుల (సెప్టెంబర్ 24 అక్టోబర్ 23)

బాధ్యతలు మిమ్మల్ని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నా, మీ ఆశయాలు నెరవేరుతుండడం ఉల్లాసాన్నిస్తుంది. పెద్దరికం వహించి ఇతరుల ఇబ్బందులను తొలగించే ప్రయత్నం చేస్తారు. వృత్తి, వాణిజ్యాలలో నష్ట నివారణ చర్యలు చేపడతారు.



### వృశ్చికం (అక్టోబర్ 24 నవంబర్ 23)

ఆశించిన సహకారం పెద్దలు, అధికారులనుండి ఆలస్యంగానైనా అందుతుంది. వృత్తి ఉద్యోగాల్లో మార్పులు, నూతన ప్రక్రియలు అమలుకు ఆస్కారం ఉంది. పొరపొచ్చాలు తొలగి గృహ వాతావరణం ప్రోత్సాహకరంగా ఉంటుంది.



### ధనుస్సు (నవంబర్ 24 డిసెంబర్ 22)

వివాదాలకు తావీయకుండా, సన్నిహితులను సంతృప్తి పరిచే ప్రయత్నం చేస్తారు. భాగస్వామ్యాలు ఓ కొలిక్కి వస్తాయి. అడ్డంకులు తప్పకపోయినా, వృత్తిపరంగా చెప్పుకోదగ్గ అభివృద్ధిని గమనించవచ్చు. నూతన బాంధవ్యాలు, పరిచయాలు ఏర్పడతాయి.



### మకరం (డిసెంబర్ 23 జనవరి 22)

మీ ఆలోచనలను అదుపులో వుంచుకుని ముఖ్య విషయాలపై దృష్టి పెట్టండి. వివాదాలనుండి బయటపడి విద్యా ఉద్యోగాలపై శ్రద్ధ వహిస్తారు. క్రీడలు, కళల ద్వారా వినోదం, ఆదాయం ఉంటాయని చెప్పవచ్చు. ప్రయాణాలలో జాగ్రత్త అవసరం.



### కుంభం (జనవరి 23 ఫిబ్రవరి 20)

జిద్దుగా సాగుతున్న వ్యవహారాలు ఒక్కసారిగా వేగం పుంజుకుంటాయి. మీ పలుకుబడితో ఆత్మీయులకున్న సమస్యలు తొలగించగలుగుతారు. ఆరోగ్య విషయంలో జాగ్రత్త వహించాల్సిన తరుణమిది.



### మీనం (ఫిబ్రవరి 21 మార్చి 20)

నూతన ఉద్యోగములు లభించుట, ఆరోగ్యం మెరుగవుట, సత్పురుషుల సందర్శనం, వాహన యోగం ఈ వారంలో ఉంటాయి. శత్రువులనుండి స్వేచ్ఛ పొందుట, వివాదాలనుండి బయటపడుట, స్త్రీ జనం ద్వారా మనోల్లాసం ప్రాప్తిస్తాయి.



ఒక మనిషి గొప్పతనం అతని మెదడులో కాదు హృదయంలో ఉంటుంది -మహాత్మాగాంధీ